పెళ్ళికాని
ఆ తల్లి తన
తల్లి అడుగుజాడల్లో
నడిచిందా?

# కృష్ణప్రియ కథ

'మనీ'షి

గీతా నర్సింగ్ హోం రెండంతస్థుల భవనం. దానికి ఎక్కువగా డెలివరీ కేసులు వస్తుంటాయి. ఎప్పుడూ కేర్ కేర్‌మన్న శబ్దాలు అక్కడ వినిపిస్తూనే వుంటాయి. నిండుగా వచ్చే గర్భిణులు, రెండుగా మారి సంతోషంగా వెడతారక్కడ నించి. డాక్టర్ గీతకి డెలివరీ చేయించడంలో మంచి పేరుంది.

పెంటమ్మ అందులో నర్సుగా పనిచేస్తోంది. ఆమె వయసు ఇరవైరెండేళ్ళు. "ఏమిటా పేరు అసహ్యంగానూ. పేరు మార్చుకోరాదూ?" అనిగానీ ఎవరైనా అంటే ఆమె ముఖంలో ఉక్రోషం, కసిలాంటివి ఒక్కసారి ఫ్లాష్‌లాగ వెలిగి, వెంటనే మాయమైపోతాయి. క్షణాల్లో రిలాక్స్ అయి, "పేరుదేముంది. మనిషి మనసు బాగుండాలిగానీ" అనేస్తుంది

"గీతా నర్సింగ్ హోం" ఆమెకో దేవాలయం లాంటిది. ప్రతి పేషెంటుకీ ఎంతో ఆదరణగా సేవ చేస్తుందామె. డెలివరీ టైం ముందర ఉత్సాహవంతమైన కబుర్లు చెప్తూ, డెలివరీ టైంలో స్వాంతన, ధైర్యం ఇస్తూ పెయిన్స్ ఇవ్వగలిగేట్టు చేస్తూ వారికి ఓ అక్కలాగో, చెల్లిలాగో సేవ చేస్తూ వుంటుంది. ఆమెకి హాస్పిటల్‌లో ఉన్నంతవరకూ టైమే తెలియదు. డ్యూటీ అయిపోయినా కూడా, వాళ్ళకీ వీళ్ళకీ జాగ్రత్తలు చెప్తూ ఓ గంటపైగా గడిపివెళ్ళడం ఆమెకి అలవాటు. డాక్టరు గీతకి ఆమె తలలో నాలికలాగ వుంటుంది.

రోజూలాగే ఆమె డ్యూటీ అయిపోయింది ఆరు అవంగానే. స్వరాజ్యం ఆరున్నరవుతుండగా వచ్చింది. "ఏం తల్లీ! ఇంకా



వెళ్ళబుద్ధవడం లేదా? మాకేమో ఎప్పుడీ నరకం నించి బయటపడదామా అని వుంటుంది. నీకేమో వదలబుద్ధవదు. ఖర్మ. పెళ్ళైతే ఛస్తే ఈ ఉద్యోగం చేయనునేను. పరమ అసహ్యకరమైంది ఈ పురుళ్ళవార్డు'' విసుక్కుంది స్వరాజ్యం.

''ఎందుకే అలాగ నోరు పారేసుకుంటావు. మనకి చూసి చూసి ఇలాటి కేసులు

సామాన్యం అనిపిస్తాయిగానీ, వాళ్ళకి మాత్రం ఎవరికి వారికి అదేదో పెద్ద గండంగానే వుంటుంది. అలాటి వారికి ధైర్యం చెప్పవలసిన బాధ్యత మనదికాదూ''

''అవును తల్లీ నీలాంటి వారికి పనిలేక వాళ్ళని పట్టుకుని కూర్చుంటూ వుంటే మాలాంటి వారం, డ్యూటీ ప్రకారం పన్లుచేసినా, ఏవీ పట్టించుకోని వారిలాగ నలుగురికీ కనిపిస్తాం. మీ అమ్మ ఇంట్లో గాభరాపడుతోంది గానీ, ఇప్పటికైనా నడువు తల్లీ ఇంటికి'' తొందరపెడుతూ అన్నదామె

''మా అమ్మకి ఓ పావుగంట ఆలస్యం అయినా, ఓ యుగంలాగ కనిపిస్తుంది. అది సరేగానీ రూం నంబర్ పదికి ఇవాళే కొత్తగా వచ్చారు. డాక్టరమ్మగారు జాగ్రత్తగా చూసుకోమని మరి మరీ చెప్పారు. రూం నెంబరు నాలుగులో నాలుగు గంటలకి డెలివరీ అయ్యింది. నెం. 13లో మధ్యాహ్నం నుంచీ పేన్స్ మొదలైనాయి. కొంచెం మేలుకొని వుండు..''

''ఇక ఇంటికి పోతావా? తన్నమంటావా ?...'' సివిల్ డ్రస్ విప్పి చీరకట్టుకుంటూ మండిపడింది స్వరాజ్యం. ఆమెకి నర్స్ డ్రస్‌లో హాస్పిటల్‌కి రావడం నామోషీగా వుంటుంది.

పోతున్నాను తల్లీ పోతున్నాను. బై అంటూ బయటకి నడవబోయినదల్లా మళ్ళీ ముందుకి పదో నంబరు రూం వైపు నడిచింది. ఎందుకోగానీ దానిలో అడ్మిట్ అయిన కేసు సజావుగా కనిపించలేదు ఆమెకి.

గర్భిణీకి ఇరవై ఏళ్ళుంటాయి. మెళ్ళో పసుపుకొమ్ము తప్పించి వివాహమైన సూచన్లు ఏమీలేవు. తల్లీ కూతురే వచ్చారు. తల్లి ఆమెని దేనికో సతాయిస్తున్నట్లు, దానికాపిల్ల బాధపడుతున్నట్లు అనిపించింది పెంటమ్మకి. తల్లి పేరుకామేశ్వరమ్మ అనీ, పిల్లపేరు శ్వేత అనీ డాక్టర్ గీత మాటల ద్వారా తెలుసుకుంది పెంటమ్మ.

శ్వేత పేరుకు తగ్గట్టే తెల్లగా, సన్నగా గాజు బొమ్మలాగ వుంది. కానీ మనసులో దాగని ఆవేదన కళ్ళుచుట్టూ నలయాల్ని ఏర్పరచింది.

గదిలోకి అడుగుపెట్టబోతూ తలుపు దగ్గరకి వేసి వుండడంతో నెమ తిరిగిందామె వాళ్ళని డిస్టర్బ్ చేయడం ఇష్టంలేక. అంతలో నే పదునుగా విన్పిస్తున్న మాటల్ని వినకుండా వుండలేకపోయింది.

''చెప్పినమాట విని ఇకనైనా బాగుపడు. నీవు చేసిన పనికి మమ్మల్ని తలెత్తుకోకుండా చేయకు. వెనుకనున్న నీ చెల్లెళ్ళని దృష్టిలో పెట్టుకుని మరీ చూడు. అయినా మన హోదా ఏమిటి? అంతస్తేమిటి? ఇటూ, అటూ కూడ నలుగుర్లో ఓహో అనిపించుకునే వంశాలు కదా. ఎవరికైనా ఏం సమాధానం చెప్పుకోవాలి. నువ్విలాగ మొండికేస్తే. లేడీస్ క్లబ్ సెక్రటరీని కదా... నా పరువేంగాను? ఏదో మన దురదృష్టం కొద్దీ అలవి కాకుండా అయిపోయిందీ పని. ఇకనైనా పుట్టబోయే గుడ్డుమీద వ్యామోహం మాని, పీడ వదులుతోందని తేలికపడు. డబ్బుతో చెయ్యలేని పని లేదు. ఓ రెండు లక్షలు కట్నంగా పారేస్తే చక్కని మొగుడొస్తా

డు. చక్కని సంసారం గడుపుకోవచ్చు మర్యాదగా. ఏమంటావు? "ఊ"

"అమ్మా....నన్ను కాస్సేపు ప్రశాంతంగా వుండనీయవా?... ప్లీజ్...." శ్వేత గొంతులో విన్నపమో, వేదనో అడ్డం పడగా, బొంగురుగా అన్నదామె.

గబగబా ఇంటికి బయల్దేరింది పెంటమ్మ. ఆమె గుండెలో అలవికాని బాధ.

గేటు దగ్గరే ఎదురైంది సూరమ్మ. ఆమెని చూడగానే ఆహ్లాదంగా మారిపోయిందామె మనసు.

"దా తల్లీ. ఏమైపోనాది. ఇంచేపుండిపోయావు? అయినా నాకు తెల్దమకో. నీటయం కాగానే నీవొచ్చిరాదా. నన్నేటికి ఏడిపిత్తావు..." కోపాన్ని అభినయిస్తూ అడిగింది సూరమ్మ.

"అమ్మా... ఇవాళ ఓ కొత్త కేసు వచ్చింది... "

"ఇదిగో ఏదో ఓటిసెప్పి మాట మార్చకు... మా పెద్ద దానివైపోనావుగానీ..." మురిసెంగా పెంటమ్మని దగ్గరకు తీసుకుంటూ కసురుకుంది సూరమ్మ.


పెంటమ్మ మనసు ఆనందంతో నిండిపోయింది కళ్ళు తడి అయిపోయాయి తల్లి ఆదరణకి. తల్లిని వాటేసుకుని ముద్దుపెట్టుకుంటూంటే చుట్టకంపు గుప్పుమని కొట్టింది.

"ఏమ్మా చుట్ట మానెయ్యమని డాక్టరమ్మ చెప్పలేదూ?" అంది కోపంగా.

"అబ్బే నేదే... ఆ... నువ్వు ఈపాలిదాకా రాపోయే తప్పటికి తోసలేదు. రేపు మరి కాల్చను కదా. దా... నా తల్లివిగాదూ..." అంటూ ఇంట్లోకి నడిచింది సూరమ్మ. అదో చిన్న పెంకుటిల్లు. వాకిట్లోకి దగ్గుతూ కనిపించాడు రంగడు.

"నాన్నా! మందు వేసుకున్నావా?" పక్కనే కూర్చుంటూ అడిగింది పెంటమ్మ.

"ఆ... ఇప్పుడే వేసుకొన్నానమ్మా. నీ



## పోలిక

సోమేశ్వర రావ్‌తో అన్నాడు రాజేష్—
"నిన్ను చూడగానే నాకు ఆ శంకర రావు జ్ఞాపకం వస్తాడు"
"అయ్యో, నాకూ అతనికీ పోలికలే లేవే?!"
"లేదు. కానీ అతను కూడా నాకు యాభై రూపాయలు బాకీ వున్నాడు."

—పద్మశ్రీ (మాణిక్యారం)

కోసం ఆ ముసల్ది అట్టాగే కూకొంది పో. బేగితానం చేసి ఇంత కూడు తినుపో... '' ఆమె తలమీద రాస్తూ తొందరచేశాడామెను రంగడు.

''ఆరుబయట దేనికిగానీ, వరండాలో పడుకొందువుగాని లేవానా...'' అంటూ తండ్రిని లేవగొట్టి, వరండాలో పక్కవేసి, బొంతా దుప్పటీ బాగా సర్ది, పడుకోబెట్టింది పెంటమ్మ.

''నీకు పెళ్ళై అత్తోరింటికెడితే, ఎవురే నన్నింతగా ఆదరించే ఓళ్ళు...'' ఆర్తిగా అన్నాడు రంగడు.

''నేను పెళ్ళే చేసుకోనసలు''

''ఛి ఛీ అయ్యేం మాటలు. మా మంచి తెలివే సంపాయించేసినావుగానీ నడు తానాని కి. నీకిట్టమని రొయ్యల పులుసుచేసా. నడువదు...'' అంటూ బాత్‌రూం తడకమీ దగావంచా పడేస్తూ అంది సూరమ్మ.

''భగవాన్. జన్మజన్మలకీ వీళ్ళనే తల్లీ తండ్రీగా ఇయ్యి...'' అనుకుంది పెంటమ్మ మనస్ఫూర్తిగా.

* * * * *

''పెంటమ్మ పెంటమ్మా...'' రూం బయటకి వచ్చి కారిడార్‌లోకి చూస్తూ పిలిచింది కామేశ్వరమ్మ దర్పంగా.

''ఏమైంది'' అంటూ వచ్చింది స్వరాజ్యం.

''కొద్దిగా పాలుగానీ దొరుకుతాయా ఇక్కడ...'' పది రూపాయల నోటు, ఫ్లాస్కు ఇస్తూ అంది కామేశ్వరమ్మ.

''ఇయ్యండి'' అంటూ తీసుకుని వాచ్ మెన్ ద్వారా పాలు తెప్పించి గదిలో ఫ్లాస్కు పెడుతూ చూసింది శ్వేతని స్వరాజ్యం.

ఎంతో నిర్లిప్తంగా కళ్ళు మూసుకుని పడుకుని ఉన్నదామె.

''మొదటి కాన్పా...'' ఆరాగా అడిగింది. ఓ రెండ్రూపాయ లామె చేతిలో పెట్టి ''ఆ...'' అంటూ.

''అద్సరేగానీ పేర్లేం లేనట్టు, ఆ నర్సుకి పెంటమ్మ పేరేంటి అసహ్యంగానూ... ఏమీ అనిపించదూ ఆ పిల్లకి?...'' మాట మార్చి అందావిడ.

''దాన్ని ఎవరో మహాతల్లి ఎవడికో కని కూపందొడ్లో పడేసి పోయిందిట... తెల్లారి ఏదో పనిమీద అటుగా వచ్చిన దీని పెంపుడు తల్లి, పిల్ల యేడుపు విని ఆ పిల్లని తీసి, పెంటంతా కడిగి ఇంటికి పట్టుకు పోయింద ట. అప్పట్నుంచీ దాన్నంతా పెంటమ్మనే పిలుస్తారు...'' అంది స్వరాజ్యం చేతులు తిప్పుతూ.

''కూపం దొడ్లంటే?'' గాభరాగా వినిపిస్తున్న వైపు ఆశ్చర్యంగా తిరిగింది స్వరాజ్యం.

శ్వేత. ఎప్పుడు లేచి వచ్చిందో ఆమె పక్కనుంది. ఆమె ముఖంలో ఆత్రుత కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. ఒక్కక్షణం షాక్‌తిన్నట్లైన కామేశ్వరమ్మ, కూతురి ప్రశ్నలో సర్దుకుని ''శ్వేతా! నీకెందుకే ఆ దిక్కుమాలిన కథలు. అమ్మాయి నర్సమ్మా నువ్వింక నడు తల్లీ'' అంటూ గబగబా స్వరాజ్యాన్ని పంపేసి తలుపులు వేసేసింది.

''ప్రశ్నలువేయడం, వినుకోవడం లం

తా వారిష్టమే'' మూతి తిప్పుకుంటూ అనుకుంది స్వరాజ్యం మనసులో.

ఒక్కక్షణం అక్కడే ఆగి మెల్లగా వెనుతిరిగిందావిడ.

''అమ్మా కూపం దొడ్లంటే లేవెటరీస్ ఏనా?''

''ఏమో నాకు పెద్దగా తెలియదు'' విసుగ్గా అంది కామేశ్వరమ్మ.

''ఎంత దయాహీనురాలమ్మా ఆ తల్లి దొడ్డిబుట్టలోకి నవమాసాలూ మోసి, కన్న పసిగుడ్డుని విసిరివేయ గలిగిందంటే...'' ఆవేదనగా అడిగింది శ్వేత. ఆమె ముఖం నిండా అసహ్యం, భయం, జుగుప్స కలగాపులగంగా వున్నాయి.

''ఎంత విపత్కర పరిస్థితుల్లో అలాగ చేయవలసి వచ్చిందో మనకేం తెలుసు. అయినా ఏదో తొందరపడ్డా, సంఘంలో తల్లిదండ్రుల స్టేటస్ దృష్టిలో పెట్టుకుని వాళ్ళ మర్యాద నిలపాలంటే ఆ మాత్రం త్యాగం చేయడం...''

మధ్యలోనే అందుకుంది శ్వేత. ''త్యాగం'' అని దానికో పేరు పెడుతున్నావా అమ్మా. నువ్వూ ఆడదానివే కదా. నన్నూ అలాగ...''

''శ్వేతా...!'' గిల్టీనెస్‌వల్ల కలిగిన ఉక్రోషంతో గట్టిగా అరిచింది కామేశ్వరమ్మ.

''మాట మాత్రానికే ఎంత ఉలిక్కిపడ్డావమ్మా. ఏ తల్లీ అలాగ చేయలేదమ్మా. నాకు నా బిడ్డ కావాలి...''

''అవునే ఇరవై యేళ్ళు అల్లారుముద్దుగా పెంచిన మా వూసు నీకక్కరలేదే. నవమాసాలూ మోసినంతకే ఆ గుడ్డుమీద నీకంత మమకారం...''

''అమ్మా ఊరుకోమ్మా. ఊరుకోవే. నీకు దండం పెడతాను'' రెండు చేతులూ జోడిస్తూ రోదించసాగింది శ్వేత.

బరువెక్కిన గుండెతో బరువుగా పడుకుండిపోయింది కామేశ్వరమ్మ. శ్వేత నెల తప్పిందని అయిదో నెలలో గ్రహించిందావిడ



## వాటర్ మార్క్

'వాటర్ మార్క్' అనే పదం చాలామంది విని ఉంటారు. ఆ మార్క్‌ని పేపర్లమీద ముద్రిస్తారని మనలో చాలామందికి తెలుసు. కానీ ఎందుకు ముద్రిస్తారో తెలియదు. కరెన్సీ నోట్లమీద, స్టాంపుల మీద మాచాయగా కనిపించేటట్లు ఏదో ఒక బొమ్మను, అక్షరాలను ప్రత్యేకమయిన ఉద్దేశ్యంతో ముద్రిస్తారు. కాగితం తయారయ్యేటపుడే ఈ ముద్రణ జరుగుతుంది. ఈ మార్క్‌ను వేయడం వలన, కరెన్సీ నోట్లను, స్టాంపులను ఇతరులు ముద్రించడం వీలు పడదు. కరెన్సీనోట్ల మీద తెల్లగా కోడిగుడ్డు ఆకారంలో ఉన్న ప్రాంతాన్ని గమనిస్తే మూడుతలల సింహం మార్క్ కనిపిస్తుంది.

డా. పాణి (గోరంట్ల)

. అప్పటికీ అబార్షన్ చేయిద్దామని రహస్యంగా చాలామంది డాక్టర్లనే కన్సల్టు చేసిందావిడ

పెద్ద ప్రాణానికి ముప్పు అనడం వల్ల తండ్రి దగ్గరకు పంపించేసింది ముందుగానే. శ్వేత అభిప్రాయాల్లో యే మాత్రం మార్పురానందుకు ఆవిడకు చాలా ఆందోళనగా వుంది. భర్తకి ఫోన్ చేసి చెప్దామా అనుకుంది గానీ ఈ విషయంలో భర్తకన్నా, తన తండ్రే చక్కగా ఈ సమస్యని పరిష్కరించగలడేమో అనిపించిందామెకి. తెల్లవారంగానే తండ్రికి ఫోన్ చేయాలి అనుకున్నాక స్థిమితంగా అనిపించిందావిడకి.

"పెద్దవాడివైనా నీకు కష్టాలు తప్పలేదు నాన్నా. నా కోసం మరోసారి శక్తి తెచ్చుకో" అనుకున్నాక ఆమె మనసు తేలికగా అయి నిద్ర పట్టిందావిడకి.

* * * * *

తలుపుమీద శబ్దం అవడంతో తీసింది కామేశ్వరమ్మ. పెంటమ్మ. ముఖం చిట్లించిందావిడ.

"గుడ్ మానింగ్" అంటూ లోనికి వచ్చింది పెంటమ్మ.

"ఎలా వుందండీ ఇక్కడ. మీరు మనసులో ఏ దిగులూ పెట్టుకోవద్దు. బాబు ఆరోగ్యంగా పుట్టాలంటే తల్లి సంతోషంగా వుండాలి" కామేశ్వరమ్మని తప్పించుకుని శ్వేతని ఆప్యాయంగా పలకరిస్తూ అంది పెంటమ్మ.

"అనవసరమైన మాటలెందుకుగానీ, నీ పని కానిచ్చి వెళ్ళమ్మా..." బుట్టలో పళ్ళు సద్దుతూ అంది కామేశ్వరమ్మ.

"ఇదిగో ఒక్క నిమిషం. శ్వేతమ్మా! ఇలా ఈ బల్ల మీద కూర్చోమ్మా..." అని ఆమెని కూర్చోపెట్టి పక్క దులిపి క్రొత్త దుప్పటి వేసి, గలేబులు కూడా మార్చింది. ఆయాచేత గదంతా శుభ్రంగా తుడిపించి, ఫినాయిల్ వేసి గుడపెట్టించింది. కర్టెన్లు సర్దింది. వెడుతూ "వస్తానమ్మా. ఏ మాత్రం అవసరమున్నా కబురుపెట్టండి. నా పేరు తెలుసుగా..." అంటూ బయటకు నడిచింది.

"మర్చిపోదామన్నా మరచిపోయే పేరాయేం?" వెక్కిరింతగా అనుకుంటూ "ఆ ఆ" అంది కామేశ్వరమ్మ.

ఆమె ఉన్న కాస్సేపూ ఎంతో ఆహ్లాదంగా అనిపించింది శ్వేతకి.

* * * * *

డ్యూటీ అయి మెట్లు దిగుతుంటే రిక్షా దిగుతున్న ఓ ముసలాయన కనిపించారు పెంటమ్మకి.

చూడు నర్సమ్మా. పదో నంబరు రూం ఎక్కడ?" కళ్ళ జోడు సర్దుకుంటూ అడిగాడాయన.

పెంటమ్మ ముఖం వికసించింది.

"రండి తాతగారూ!" ఆప్యాయంగా చేతిలో బుట్ట అందుకుంటూ.

"ఎవరూ లేరని ఆ ఇద్దరూ ఊ బెంగటిల్లిపోతున్నారండీ. మీరొచ్చారు. బాగుంది" అంటున్న ఆమెవైపు అభిమానంగా చూస్తూ, "నీకెలా తెలుసు" అన్నాడాయన.

"ఏముందండీ డెలివరీ కేసు. ఆడవాళ్ళిద్దరే కదా. మగవాళ్ళుంటే ధైర్యంగా వుంటుందనుకున్నాను. కాదంటారా?" అంది.

ముచ్చటగా ఆమెని చూస్తూ "నిజమే. నిజమే" అన్నాడాయన.

రూం దగ్గర ఆయన్ని దించి "వస్తానండీ" అంటూ సంతోషంగా బయటికి నడిచిందామె.

తల్లి కనబడకపోవడంతో ఆశ్చర్యంగా అనిపించి, వెలితిగా కూడా అనిపించిందామెకి.

పందులో ఓ వారకి నిలుచుంది సూరమ్మ.

అనుమానంగా చూస్తూ "అమ్మా" అంది పెంటమ్మ.

"వచ్చేసేవా నా తల్లీ. ఏమైపోనావో అని గుబులేసిందే" గట్టిగా కావలించుకుని బావురుమంది సూరమ్మ.

"ఏమైందమ్మా. ఇలాగ అయిన దానికీ, కాని దానికీ నీకు భయపడడం అలవాటైపోయింది" ఆమె ఆప్యాయతకి మనసులో మురుసుకుంటూనే కసురుకుంది పెంటమ్మ.

"నడమ్మా నడు..." రెండు చేతులతోటీ ఆమెని చుట్టేస్తూ గబగబా అంగలు వేయసాగింది సూరమ్మ.

విచిత్రంగా చూసింది పెంటమ్మ.


ఇంట్లోకి రాంగానే, ఓ వార కూర్చుండిపోయింది ఆయాసం తీరక సూరమ్మ.

"ఏమైందమ్మా" గాభరాగా అడిగింది పెంటమ్మ.

"ఏం లేదమ్మా. కొద్దిగా ఆయాసంగా వుంది గానీ నువ్వు తానం పేసిరా. నా సేత్తో యింతకూడు పెడతా" అపురూపమైన వస్తువుని వదులుకోవలసి వస్తే మళ్ళీ మళ్ళీ ఎలా చూస్తారో అలాగ ఉందామె వాలకం. ఏదో తల్లి దాస్తోందని అర్థం అయింది పెంటమ్మకి

మౌనంగా స్నానం చేసి భోజనానికి కూర్చుంది. సూరమ్మ కొసరకొసరి వడ్డించి తినిపిస్తూంటే ఆప్యాయంగా తింటూనే ఆలోచించసాగింది.

ఘడియ ఘడియకీ ఏదో ఒక నెపంతో వెనక్కి తిరిగి ఆమె కళ్ళు వత్తుకోవడం



పెంటమ్మ దృష్టిని పడవేసపడింది.

''ఏదో అయ్యింది. చెప్పడానికి యిష్టపడ టంలేదు'' అని అర్థం చేసుకుందామె మంచంమీద వాల్తూ.

ఓ రాత్రి వేళ.

''ఏమయ్యా. ఏటానిద్దరా... లెగులెగూ ..'' అన్న సూరమ్మ గొంతు వినపడగానే అలర్టుగా మారిపోయింది పెంటమ్మ.

''ఏటే అర్ధరేత్తిరి అంకమ్మ శివాలంటే యిదేగామోసు'' విసుగ్గా లేచాడు రంగడు.

''నీకట్టాగే వుంటాది... మన పెంట మ్మ తాత వచ్చాడు..''

''ఆ...'' అపనమ్మకంగా అన్నాడు రంగ డు.

ఉలిక్కిపడింది పెంటమ్మ.

''ఒంట్లో బాగుందా?'' అనుమానంగా అడిగాడు.

''అణ్ణి సూసిన దగ్గర్నించీ ఏమీ బాగానే దు. రెండురోజుల గుడ్డుని తెచ్చుపెంచుకు న్నానే. ఎట్టా తెలుసుకున్నాడో పెంటమ్మ భుజాలమీద సేతులేసి మరీ మాట్లాడాడు. ఆడు వచ్చేశాడు... వచ్చేశాడు...'' వె క్కి వెక్కి ఏడుస్తోంది సూరమ్మ.

''ఎవుర్నీ సూసి ఎవురనుకున్నావో... ఇదిగో...'' కుక్కి మంచంలో గభాలున లేచి కూర్చున్న చప్పుడు.

''మాపిటేల పిల్లదాన్ని తెద్దామని పో యానా? అప్పుడే రిచ్చా దిగాడు. తండ్రీ కూతుళ్ళు అయిదారునెల్లేనా ఉన్నారు కదా. నాకు బాగా గురుతే...'' వెక్కి వెక్కి ఏడవసాగింది సూరమ్మ.

ఓ పదినిమిషాలు నిశ్శబ్దం రాజ్యం చేసింది. ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ సూరమ్మ వెక్కిళ్ళు హృదయవిదారకంగా వినరాసాగా యి.

సూరమ్మ బాధ కొద్దికొద్దిగా అర్థం కాసాగింది పెంటమ్మకి. తాను దించివచ్చిన తాత తన తాతా...? అంటే తన తల్లి కామేశ్వరమ్మగానీ కాదుకదా...?''. అలా అనుకోగానే ఊపిరి ఆగినట్లెందొక్కసారిగా . ఆపై గుండె వీరవేగంతో కొట్టుకోనారంభి ంచింది.

నలభై, ఏభై మధ్య వయసు. పచ్చని తీరైన ముఖం, చెవులకి రవ్వల దుద్దులూ, చేతులనిండా బంగారు గాజులు, మెడలో తాడు, నల్లపూసలతోపాటు చంద్రహారాల తో ఎప్పుడూ ధుమధుమలాడుతున్నట్లుండే ఆమె తనకి రక్తాన్ని పంచి యిచ్చిన తల్లా...?

తాను అక్కర్లేదనుకుని, తన జీవితానికో అడ్డు అనుకుని నిర్దాక్షిణ్యంగా దొడ్డి బుట్టలోకి విసిరివేసిన మహాతల్లా...'' అనుకోంగానే ఉక్రోషం, కోం, దుఃఖం ఉవ్వెత్తున పొంగా యామెలో.

''ఎంత అయినా జన్మనిచ్చిన తల్లి ఆవిడ. ఎలాటి పరిస్థితులలో అలాగ చేయవల సి వచ్చిందో. లేకపోతే ఆమెకి తెలియకుండా నే ఆ పని మరెవ్వరైనా చేసేరో ఏమో. తనేగానీ కూతురని తెలిస్తే కనీసం... రహస్యంగానైనా సరే తననోసారి అక్కున చేర్చుకోదూ... ఏమైనా ఆమెనోసారి అప్పటి కప్పుడే మూస్తే బాగుండేదని పించిందామెకి.

''దాన్నొగ్గేసి నానుండలేను...'' వెక్కి

భృమధ్య అంది సూరమ్మ.

గుండె పిండినట్లైంది పెంటమ్మకి.

"ఏమైంది తనకి? యిలా ఆలోచిస్తోంది తాను. సూరమ్మని వదిలి ఓ క్షణమైనా తానుండగలదా? అయినా తన తల్లిసూరమ్మే తల్లి ఎవరో తనకి తెలియకపోయినా ఎంతో ఆప్యాయంగా చూసుకున్నారిద్దరూ తనని. చదువు చెప్పించి ఓ మనిషిని చేశారు" ఆమె ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ.

"అయితే ఏటిసేద్దామంటావు?" ఆత్రంగా అడుగుతున్నాడు రంగడు.

"రేపు పొద్దిటేల బండికి మా అన్నగారింటికి పంపిద్దాం. ఓనాల్రోజులు పోనాక మళ్ళీ తెచ్చేసుకుందాం... ఏతంటావు?" బొంగురు గొంతుతో ఆతృతగా అంటోంది సూరమ్మ.

ఇన్నాళ్ళుగా తమదీ అనుకున్న వస్తువుని "ఈనగాచి నక్కల పాలు చేసినట్లు" గద్ద తన్నుకుపోచూస్తున్నట్లూ, సూరమ్మ కలకలం చెందుతుంటే మనసంతా వికలమై పోయింది పెంటమ్మకి.

"సూరమ్మా... సూరమ్మా..." అంటూ పెద్దగా కేకలు వినిపించాయియీసారి.

"ఎవురూ...?" గాభరాగా పెంటమ్మ పడుక్కున్నవైపు మంచం అడ్డంపెట్టి గబగబా వీధివైపు అడుగులు వేసింది సూరమ్మ.

"నేను గంగను. గీతమ్మగోరు నిన్ను అరజెంటుగా రమ్మన్నారు..." అంటూ వచ్చింది ఆయా.

"ఎందుకూ" గాభరాగా అంది సూరమ్మ.

"ఎందుకేటి. పదో నంబరు రూంలో పిల్లకి అర్ధాంతరంగా నెప్పులు మొదలైనాయి. ఓ రాత్తిరీ లేదు, పగలూ లేదు పురుడైపోవాకి ఇలా కాల్చుకి తింటారు తల్లులు.

విసుగ్గా ఆవలిస్తూ అంది గంగ.

కాస్త స్థిమితపడింది సూరమ్మ.

గభాలున లేచింది పెంటమ్మ.

"నువ్వేడకిపోయి తొంగో అమ్మా. నన్నూ డాక్టరమ్మ పిలిచింది..." గాభరాగా



## సరే

సుబ్బారావు కోసం అతనింటికి వచ్చాడు అప్పారావు.

"ఆయన లేరు" చెప్పింది సుబ్బారావు భార్య.

"పోనీ ఆయన ఎవరైనా వస్తే కూర్చోమని చెప్పారా?" ఆశగా అడిగాడు అప్పారావు.

"లేదండీ ఆయనేం చెప్పలేదు..." అంది సుబ్బారావు భార్య.

"సరే లెండి. ఆయన వచ్చేవరకూ నేను నిలబడే వుంటాను" నిరాశగా అన్నాడు అప్పారావ్.

—అడబాల సూర్యనారాయణ (తుని)

అంది సూరమ్మ.

గబగబా చీరకట్టుకుని తయారైంది పెంటమ్మ.

"ఏమిటమ్మా నీభయమసలు. అవతల పేషెంట్‌కి పైన్స్ మొదలై హడావిడిగా ఉండకపోతే గీతమ్మగోరు మనకి కబురేపెట్టరు. నదుముందర..." చెప్పులు తొడుక్కుంటున్న కూతుర్ని ఎగాదిగా చూసి.

"ఈలోపు అన్నీ సర్ది ఉంచు... ఏంటీ అర్థమైందా...?" అంటూ హాస్పిటల్‌కి బయలుదేరింది సూరమ్మ.

గీత అత్తగారు పార్వతమ్మగారు ఆరెమ్పీ డాక్టరు. ఆవిడ దగ్గర మంత్రసానిగా పనిచేసేది సూరమ్మ. చదువులేకపోయినా సులువులు గ్రహించి బాగానే నెట్టుకొచ్చేదామె.; కావాలని డాక్టరుని కోడలుగా తెచ్చుకుంది పార్వతమ్మ. అప్పటికే గీతకి మంచి ప్రాక్టీసు ఉంది. పార్వతమ్మ వయసు మీరంగానే కోడలు దగ్గరకి వచ్చేసింది. అప్పటిదాకా ఆమెనే కనిపెట్టుకుని ఉన్న సూరమ్మ పెంటమ్మలని కోడలకి అప్పజెప్పిందావిడ. సూరమ్మ చెయ్యిపడితే చాలు తేలిగ్గా తల్లీ బిడ్డా వేరవుతారు అని పార్వతమ్మ అంటూ వుండేది. పెంటమ్మకి నర్స్ ట్రైనింగ్ యిప్పించి తన దగ్గరే నర్స్‌గా వేసుకుంది గీత. సూరమ్మ పనిమీద ఆమెకీ గురి ఉండడంవల్ల యిప్పటికీ ప్రతి పురుటి కేసుకీ సూరమ్మని దగ్గర నించోమనడం గీతకి అలవాటైపోయింది. యిప్పటికీ ఓ మాదిరి వారు పురుళ్ళకి

ఆమెని తీసుకెళ్ళి, పురుడైవాక తోచింది ఇచ్చి పంపుతారు.

తేలిగ్గా కాన్పు చేయించే సులువులు ఆమెకి బాగా తెలుసు.

సూరమ్మ, పెంటమ్మ హాస్పిటల్ చేరుకొనేటప్పటికి డెలివరీ రూం ట్యూబ్‌లైట్ల తో వెలిగిపోతూ హడావిడిగా వుంది. గబగబా లోనికి ఎడిచారిద్దరూ.

శ్వేత పెద్దగా కేకలు వేస్తోంది. బల్లమీద సరిగ్గా పడుకోలేకపోతోంది. పెయిన్స్ వచ్చినప్పుడల్లా తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరౌతోంది

సూరమ్మ ఆ అమ్మాయి కళ్ళభాగాన కూర్చుంటూ, "నొప్పివచ్చినప్పుడు మింగీకు తల్లీ, బలంగా యివ్వాల. నీకేంగాదు, నానొచ్చేసినాను కదా.." అంది ఆప్యాయంగా.

పెంటమ్మ డాక్టరు ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం గబగబా మౌనంగా పనులు చూడసాగింది.

"ఏదీ పేషెంటు తల్లి... ఇప్పటిదాకా యిక్కడే ఉండాలి. ... పెంటమ్మా పిల్చుకురా..." అంది గీత.

భయంగా చూసింది సూరమ్మ పెంటమ్మవైపు.

"ఇపుడే వస్తానమ్మా. నువ్వేమీ గాభరాపడకు" అంటూ బయటకి నడిచింది పెంటమ్మ.

ఆమె అక్కడ లేదు.

గబగబా రూంవైపు నడిచి లోనికి అడుగుపెట్టబోయినదల్లా.

"ఏమిటేమిటి?.... ఇదంతా నా తలరాత. అది సూరమ్మే. నాకు బాగా గుర్తు..." ఏడుస్తోంది కామేశ్వరమ్మ.

"అయితే మనకేమిటి బాధ....?" అను

మౌనంగా అడిగాడు ముసలాయన.

"ఏమిటంటావేమిటి నాన్నా. ఆ పెంటమ్మ దానికి ఇరవై రెండేళ్ళ క్రితం దొడ్డిబుట్టలో దొరికిందట... అదీ అదీ..." వెక్కి వెక్కి ఏడ్వసాగిందావిడ.

"ఆ... అయితే ఆ నర్సమ్మ..." అర్ధోక్తిలో ఆగిపోయాడాయన.

"ఇప్పుడాయన వస్తున్నట్లు ఫోన్ చేశారు నాన్నాయన ఎంత మర్యాదగా చూస్తారు. ఎంత గౌరవిస్తారు. ఈ సంగతి ఆయనకి తెలుస్తే నా పరువేంగాను... ఆ భగవంతుడు నన్నింకా యిలాగ ఎందుకేడిపిస్తున్నాడో..." భోరున విలపిస్తోందామె.

"డబ్బుతో కానిపనులేం వుంటాయి. దాని నోరు మూయించడం పెద్దకష్టమేమీ కాదుగానీ, నువ్వు మామూలుగా పిల్ల దాని దగ్గర నించో. దాన్ని గుర్తుపట్టినట్లు ఉండకు... తెలిసిందా?"

ఇంకా ఏదో చెప్తున్న ఆయననూ, ఆమెనూ చూస్తూ వుంటే ఏవగింపు కలగసాగింది పెంటమ్మకి.

వెనక్కి మళ్ళీ పోయి, ఆయాతోటి కబురు పెట్టించింది కామేశ్వరమ్మకి.

తెల్లవారు జాము నాలుగైంది శ్వేతకి డెలివరీ అయేటప్పటికి. ఉంగరాల జుట్టుతో తెల్లగా ఎనిమిది పౌన్ల బరువుతో బొద్దుగా వున్న బాబు పుట్టాడు.

మగతగా పడుకున్న శ్వేతని మరోగంటకల్లా స్ట్రెచర్‌మీద రూంలోకి మార్చారు. పురుడవ్వంగానే వెళ్ళిపోయింది సూరమ్మ యింటికి.

కొద్దిసేపు ఉండి అవీ యివీ చూసుకుని పెంటమ్మ యిల్లు చేరేటప్పటికి.

"ఇదిగో ముసలాయనో, అసలేంది నీ ఉద్దేశం... ఎందుకిట్టాగ మా యనక పడ్డావ్?" బింకంగా అడుగుతోంది సూరమ్మ.

"అసలేంది నీ ఉద్దేశం?" అంది మళ్ళీ.

"నాది పదుద్దేశమే. నీకెంతో కావాలో చెప్పెయ్యి. ఎందుకీ ముసుగులో గుద్దులాట.



## పాడే పత్రిక

హంగరీలో 'సౌండ్ మాగజైన్' అనే పత్రిక వార్తలతో పాటు సంగీతం కూడా వినిపిస్తుంది. అందులో కొన్ని పేజీలపై ధ్వని తరంగాలను ముద్రిస్తారు. పాఠకులు ఆ సంగీత పేజీలను గ్రామఫోను రికార్డులుగా కూడా ఉపయోగించుకోవచ్చు. ఈ పేజీలు మిగతా పేజీల కంటే మందంగా ఉండటం వలన ఇది సాధ్యమవుతుంది. పేజీలమీద పదిలిన పాటలు గ్రామఫోను నుండి వినవచ్చు మనం.

డా. పాణి (గోరంట్ల)

ముఖాముఖీ మాట్లాడేసుకుందాం...''

''ఎందుకు? ఆ పిల్లకయిన కర్చుకా?''

''మరి... మరి... అదే అనుకో...'' నసిగాడాయన.

''ఎంత తేలిగ్గా అనేసావయ్యా. రెండ్రో జుల గుడ్డుని పాణప్పదంగా పెంచుకొచ్చానే.. నీకిది నాయమా...?'' అంది సూరమ్మ.

''ఇదిగో సూరమ్మా. నేనేమీ తక్కువగా యివ్వడంలేదు. అయిదు వేలిస్తున్నాను...'' అంటూ ఆమె ముఖం చూస్తూ ''పోన్లే పదివేలు తీసుకో...''

ఒక్కసారిగా భోరున ఏడ్చేసింది సూరమ్మ.

''ఏమైంది'' ఖంగారుగా అన్నాడయన.

''డబ్బు నేవేం సేసుకుంటాను బాబూ. పెంచటమైతే పెంచీసినానుగానీ నేనేవన్నా కన్నతల్లినా యేటి?

ఆ అక్కు నీకేడది. ఏదో పెంచిన మమకారమట్టాటిది. అట్టికెల్లు బాబూ. నేసూడకుండా ఆడవించే అట్టికెల్లు...'' లంది ఏడుపు దిగమింగుకుంటూ. గుండె పిండుతున్నట్లైంది పెంటమ్మకి.

గాభరా పడిపోయాడు ముసలాయన సంగతి అర్థం అయేటప్పటికి.

''అదికాదు సూరమ్మా. పెంటమ్మ మాకెందుకు?... దాని సంగతి బయటపెట్ట కుండా ఉండేందుకే ఈ డబ్బు... పిల్లదానికే దైనా చేయించు...'' అన్నాడు.

''ఏటీ'' ఏడుపాపేసి నోరు వెళ్ళబెట్టింది సూరమ్మ.

''ఏమ్మా. ఆశ్చర్యపోతున్నావా?.,.. నీ మాత్ర హృదయానికి వెలకడుతున్నాడమ్మా ఈ పెద్ద మనిషి... నిన్నరాత్రి నిన్ను చూసిన దగ్గరనించీ నన్నెక్కడ మీరు తీసుకు వెళ్ళిపోతారోనని ఈ తల్లి ఎంత ఆరాటపడిం దో తెలుసయ్యా నీకు?... నేటికీ పేగుబెం చుకు పుట్టిన నేను పక్కలో పాములా కనిపిస్తున్నానా నా తల్లికి. డబ్బిచ్చి వదిలించు కుందామనుకుంటుందో తల్లి పేగును. ఏమీ కాకపోయినా, పెంచిన మమకారానికి వదులు కోలేక విలపిస్తోందీ తల్లి. మానవత్వాన్ని, మమకారాల్నీ చంపేసుకుని, మర్యాద ముసు గులూ, పతివ్రతాల ముసుగులూ వేసుకుని బతకడానికి సిగ్గు వేయడంలేదూ...?

ప్రకృతిలో కుక్కా, పిల్లీ కూడా తమ సంతతిని కడుపులో దాచుకుని పెంచుతాయి ఈనాటికీ నేను మీకో ప్రశ్నగా మిగిలిపో యినందుకు చాలా బాధగా వుంది.

ఆ డబ్బు మాకెందుకు...? ఆమె నా దైవం. ఆమెకి మీలాంటి నీచపు ఆలోచనలు లేవు. మీకు పరువు, ప్రతిష్ఠ కదా ముఖ్యం. నీ పాపాలు కడిగేసుకుందికి నీకే డబ్బు అవసరం. ఇప్పుడు మరో పాపపుమూట బాబుగా అవతరించింది కదా. వాణ్ణి ఎవరికీ తెలియకూడదని, యే దొడ్డి బుట్టలోనో, చెత్తకుండీలోనో విసిరివేయకు. నేటికీ నేను దొరికిన స్థలం గుర్తుకొచ్చినప్పుడల్లా, కోపం, అసహ్యం, జుగుప్స అన్నీ కలుగుతాయి. 'ఎలాగోలా వదిలించుకోవాలి' అనుకునేట ట్లైతే నాకిచ్చెయ్యి. దేవాలయంలాటి ఈ యింట్లో దేవతల్లాటి ఈ మనుషులమధ్య పెరిగిన నాకు కూడా, అనాథల్ని పెంచగల శక్తి వచ్చింది... ఈ డబ్బు నీ మనవరాలు పెళ్ళికి ఉపయోగిస్తాంది గానీ తీసుకువెళ్ళు

... ప్లీజ్ గెటౌట్...'' అంటూన్న ఆమెపై ఉషోదయపు కిరణాలుపడి ఎర్రగా కందిపోయిందామె ముఖం.

గొణుక్కుంటూ ముసలాయన కదిలాడు.

ఆతడికీ జన్మ ఎంతో నికృష్టమైనదిగా అనిపించసాగింది.

ఆ మనుషులముందు తానో లిల్లీపుట్‌లాగ అనిపించసాగిందాతనికి.

బరువుగా అడుగులేస్తూ రూంకి నడిచాడు.


''చూడు తల్లీ. ఇది మన వంశప్రతిష్ఠ గురించిన సమస్య. దీన్నిక్కడ తుంచేస్తే మంచిది....'' ఎప్పుడు వచ్చాడో అల్లుడి గొంతు అనునయంగా వినిపించసాగింది.

మెల్లిగా లోనికి నడిచాడాయన.

''నాన్నా... సురేష్ నేను చాలా గాఢంగా ప్రేమించుకున్నాము. ఇదేదో నేను తప్పు అనుకోవడంలేదు. అతను యాక్సిడెంట్‌లో పోవడం నా దురదృష్టం. కానీ ఈ బాబుని మాత్రం నేను వదులుకోలేను. మాతృత్వం నా జన్మహక్కు. నా పిల్లాణ్ణి పెంచుకొనే శక్తి నాకు వుంది. నా దృష్టిలో పెంటమ్మని ఆదరించిన తల్లే నిజమైన తల్లి నాన్నా. మానవత్వాన్ని మరిచి, వీణ్ణి ఎక్కడో పారేసి, పతివ్రత అనిపించుకొనేకన్న, వీడిచేత ''అమ్మా'' అనిపించుకొంటూ ఈ సోకాల్డ్ సంఘం చేత 'పతిత' అని ముద్ర వేయించుకొన్నా నాకు సంతోషమే. ఇది నా నిర్ణయం. దీనికింక తిరుగులేదు...'' స్థిరంగా అంది శ్వేత.

''ఎంత బరితెగించావే ముదనష్టపు దానా. జన్మనిచ్చిన తల్లిదండ్రులముందు యిదేనా మాట్లాడే తీరు. మన స్టేటసేమిటి? అంతస్తేమిటి? రేపు క్లబ్బులో నేను తలెత్తుకోవాలా? నీ చెల్లెళ్ళగతేమిటి? నిన్నసలూ.. నిన్నసలూ...'' మాటలకోసం తడుంకోసాగింది కామేశ్వరమ్మ కోపంతో.

''ఎందుకే కావుడూ అలా గొంతుచించుకుంటావు? అదంత కానిమాటేం అంద



వి అంత యిదైపోతున్నావు. దానికేగానీ వెళ్ళిపోయివుంటే నువ్విలాగ అందువా. ఈ పండులాంటి పాపణ్ణి అనాధని చేసి మరింత పాపం మూటకట్టుకోకు. మరో పెంటమ్మ మనద్వారా తయారవడానికి వీలులేదు. అల్లుడూ! శ్వేత నా దగ్గరే ఉంటుంది. మీరు స్వేచ్ఛగా మీ వూరు వెళ్ళిపోండి. "అంటూ" తల్లీ నా దగ్గర నీవూ, నీ కొడుకూ స్వేచ్ఛగా, స్వతంత్రంగా బతకవచ్చు. నాకేం భయంలేదు. నీ ధైర్యాన్ని అభివందిస్తున్నానమ్మా..." అని ఆప్యాయంగా ఆమె తల నిమురుతున్న ఆతడిని విభ్రాంతిగా చూశారంతా.

*



## థియోక్రాటిక్ స్టేట్

మనదేశంలో ఏ మతం వారయినా దేశాధ్యక్షపదవికి పోటీ చెయ్యవచ్చును. కాని పాకిస్తాన్‌లో అలా చేసేందుకు వీలులేదు. ఆ దేశంలో దేశాధ్యక్ష పదవికి కేవలం ముస్లింలు మాత్రమే పోటీ చేయాలి. అలాంటి దేశాన్ని 'థియోక్రాటిక్ స్టేట్' అంటారు. పాకిస్తాన్‌లో ముస్లింలు మొదటి తరగతికి, హిందువులు, క్రైస్తవులు లాంటి ముస్లిమేతర మతాల పౌరులు రెండవ తరగతికి చెందుతారు. మత వివక్షత లేకుండా పౌరులందరికీ సమాన హక్కులు ఇచ్చే దేశాన్ని 'సెక్యులర్ స్టేట్' అంటారు. భారతదేశం 'సెక్యులర్ స్టేట్'.

డా. పాణి (గోరంట్ల)




## క్లాక్ ట్రెయిన్స్

అయస్కాంత క్షేత్ర ప్రభావంతో పట్టాలకు అడుగు ఎత్తున నాలుగు వందల కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే రైళ్ళను అమెరికాలో ప్రవేశపెట్టబోతున్నారన్న సంగతి మనకు పెద్దగా ఆశ్చర్యం కలిగించదు. అలాంటివి ఏవీ ఏవీ అలవాటయి పోయింది కాబట్టి. కానీ మెట్లు ఎక్కినట్లు అనిపించే మార్గంలాంటి పట్టాలపై ప్రయాణించే రైళ్ళ గురించి వింటే తెగ ఆశ్చర్యం వేస్తుంది. ఇవి స్విట్జర్లాండ్‌లోని మౌంట్ పిలాటస్ ప్రాంతంలో ఉన్నాయి. వీటిపేరు 'క్లాగ్ ట్రెయిన్స్'. ముచ్చటగా మూడు బ్రేకులు, రెండు పాడయినా మూడవదయినా ఆ రైలును ప్రమాదాలు నుండి కాపాడుతుందని ముందు జాగ్రత్తతో ఏర్పాటు చేశారట.

డా. పాణి (గోరంట్ల)